నేటి దినపత్రిక
18వ వసంతం
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,28 అక్టోబర్ 2024 8 పేజీలు



## గంగానమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు 3వ డివిజన్‌లో సత్యనారాయణ పేట గ్రామంలో గంగానమ్మ అమ్మవారి సంబరాలు ఘనంగా జరిగాయి.నవాబ్‌పేటకాలనీలో ఉన్నటువంటి శ్రీగంగానమ్మ అమ్మవారి సంబరాలులో శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బొద్దాని శ్రీనివాస్,కార్పొరేటర్ బొద్దాని అఖిల తదితరులు పాల్గొన్నారు.

### ప్రజోపయోగం కోసం

# నూతన సాంకేతిక అభివృద్ధి

**- నిట్ విద్యార్థులకు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి పిలుపు**





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం ద్వారా తాగునీటి శుద్ధి, ఆక్వా, వ్యవసాయ ఉత్పత్తులు చౌకగా, రసాయనాల చేటులేకుండ ఉత్పత్తి అయ్యేలా కృషి చేయాలని త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి సాంకేతిక విద్యార్థులకు పిలుపునిచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం లోని జాతీయ సాంకేతిక విద్యా సంస్థ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ- ఏ పి) స్పందన ఫౌండేషన్ చైర్‌పర్సన్ భోగిరెడ్డి ఆదిలక్ష్మిఆధ్వర్యంలో నిర్వహించిన అకడమిక్ అచీవ్మెంట్. బూస్ట్ సెల్ఫ్ కాన్ఫిడెన్స్ అంశంపై ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.నీటి లభ్యతఉన్నా కాలుష్య సమస్యతో ప్రజులు ఇబ్బంది పడుతున్నారని దీని పరిరిష్కారానికి కొత్త సాంకేతికతను అభివృద్ధి చేయాలనికోరారు.బెల్లంతయారీలో రసాయనాల బెడద లేకుండా ప్రజల ఆరోగ్యానికి హాని కలగని విధంగా మంచి నాణ్యతకలిగినఉత్పత్తులు చౌకగా అయ్యేలా సాంకేతిక పరి జ్ఞానాన్ని అభివృద్ధి చేయాలని, ఆక్వా రొయ్యల పెంపకం ఉత్పత్తులు నాణ్యంగా రైతుకు గిట్టుబాటు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు నిరంతరం ఆలోచన చేస్తూ కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధికి కృషిచేయాలని కోరారు.తాడేపల్లిగూడెం, అనకాపల్లి పట్టణాలు బెల్లం మార్కెట్లకు ప్రసిద్ధి అన్నారు.పశ్చిమగదావరిజిల్లాకు తాడేపల్లి గూడెంకు తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తొలుత త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డికి స్పందన ఫౌండేషన్ చైర్ పర్సన్ బోగిరెడ్డి ఆదిలక్ష్మి, అధికారుల పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అడపా రమేష్, తెలుగుదేశం నియోజక వర్గం ఇంఛార్జి వలవల మల్లిఖార్జున రావు (బాబ్జీ), బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదపోలు వీర రాఘవులు, సీనియర్ నాయకులు ఆర్వి ఎస్ రాజు, శశి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ మేక నరేంద్ర కృష్ణ, వెంకట రమణ చారిటీ బుల్ ట్రస్ట్ చైర్మన్ కొలనువాడ పెద కృష్ణంరాజు మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎగ్గిన నాగబాబు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కొండపల్లి నగేష్, పిఎంఆర్ ట్రస్ట్ చైర్ పర్సన్ పైడి కొండల సింధు తదితరులు పాల్గొన్నారు. ఇంద్రసేనా రెడ్డినీ ఘనంగా సత్కరించారు.



## తల్లిని,చెల్లిని కోర్టు కీడ్చిన జగన్

**- ఆయనకు రాజకీయాల్లో ఉండే అర్హత లేదు**
**- మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు**

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** మండలంలో ఆగర్తిపాలెం,ఆగ్రరు గ్రామాల్లో రూ1కోటి 13లక్షల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగామంత్రికి ఆయాగ్రామస్తులు ఘనస్వాగతం పలికి,పూలమాలలతో ముంచెత్తారు.ఈసందర్భంగామంత్రి రామా నాయుడు మాట్లాడుతూ ధన దాహానికి తల్లిని,చెల్లిని కోర్టుకీడ్చిన జగన్‌కు ప్రజాస్వామ్యంలో, రాజకీయాల్లో ఉండే అర్హత లేదని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి రామానాయుడు అన్నారు.తల్లి పట్ల గౌరవం,చెల్లినిప్రేమించడం మనదేశసంస్కృతి అన్నారు. అటువంటివి ఏమీలేనిజగన్‌కు అనుబంధం ఆప్యాయత వంటివిలేవన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమంసున్నాఅని మంత్రి తెలిపారు. జగన్ ఐదేళ్లపాలనలో ఇసుక,లిక్కర్, గనులు, విలువైన భూముల ద్వారా ఎనిమిది లక్షల కోట్ల ఆస్తి అక్రమంగా అర్జించారన్నారు. జగన్ ప్రభుత్వం రూ 14 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తే నేడు ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో ముందుకు వెళుతుందన్నారు.

- తరువాయి 2లో..

## నూతన బ్రిడ్జి ఆర్చ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**- నవుడు సురేష్‌ను అభినందించిన కూటమి నాయకులు**





**ఉండి,మేజర్‌న్యూస్:** స్థానిక ఉండి నియోజకవర్గం ఉండి ప్రధాన కేంద్రమైన ఉండి గ్రామంలో రైల్వే స్టేషన్ రోడ్‌లో ఉన్న బ్రిడ్జి సుమారుగా 94 సంవత్సరాలు చరిత్రకలిగిన బ్రిడ్జి. శిథిలావస్థకు చేరుకోగా ప్రజలరాకపోకలకు గృహ నిర్మాణాలకు కార్లు ట్రాక్టర్లు లారీలు పలువాహనాలు రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది.ఈ పరిస్థితుల్లో ఈసమస్యను గుర్తించిన అధికారులు నూతనంగా వంతెనను సుమారు 15లక్షల రూపాయలుతో నిర్మించడం జరిగింది.నూతనంగా ఏర్పాటు చేసిన బ్రిడ్జిఆర్చ్‌కీర్తిశేషులు. నవుడు సూర్యనారాయణ. రాము జ్ఞాపకార్థం ఆర్చ్‌ను పది లక్షల రూపాయలతో ఉండి పంచాయతీ బోర్డుమెంబర్. నవుడు.సురేష్ నిర్మించడం జరిగింది.ఆర్చ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి అనంతరం ఎమ్మెల్యే కనుమూరి రఘు రామకృష్ణం రాజు మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో ముందుండాలని చక్కని ఆర్చ్‌ను నిర్మించినందుకు సురేష్‌ను అభినందించారు అనంతరం కేంద్రమంత్రి భూపతిరాజు

- తరువాయి 2లో..

### ముదునూరి ఆధ్వర్యంలో

## వైసీపీ సమన్వయకమిటీ సమావేశం



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** పశ్చిమ గోదావరి జిల్లా వైఎస్ఆర్సీపీ అధక్షులు ముదునూరి ప్రసాదరాజు ఆధ్వర్యంలో నరసాపురం నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.ఈసమావేశంలో పార్టీ బలోపేతం,భవిష్యత్‌కార్యాచరణ తదితరవిషయాలపై చర్చించారు. నరసాపురం పార్లమెంటు ఇంచార్జ్ గూడూరి ఉమాబాల, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, ఎంపీపీ మైలబత్తుల సోనీ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, చాగంటి సత్యనారాయణ, పిడి రాజు, పెంద్ర వీరన్న, జాన్ కెనడి,పాల్గొన్నారు.

# ఎంపీ,ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**లింగపాలెం,మేజర్ న్యూస్:** లింగపాలెం మండలం, కలరాయనగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్,ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ఆధ్వర్యంలో, ఏలూరు ఆంధ్ర హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మొదట టిడిపి సీనియర్ నాయకుడు నందిగం సీతారామ తిలక్ (బాబి) రిబ్బన్ కట్ చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మధుమేహం, రక్తపోటు జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ స్వరూప్ రెడ్డి, స్త్రీ,ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ శృతి,గుండె వైద్య నిపుణులు డాక్టర్ రమేష్ శిబిరానికి తరలివచ్చిన రోగులకు వైద్య పరీక్షలు చేశారు. వైద్య శిబిరంలో గుండె స్కానింగ్ ఉచితంగా చేశారు. రక్తపోటు, మధుమేహం నిర్ధారణ పరీక్షల నిమిత్తం రక్త నమూనాలు సేకరించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన అవగాహన సదస్సులో ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలను వైద్య నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముసునూరి గంగాధర్,రాంబాబు, శ్రీకృష్ణ వరప్రసాద్, నందిగం శ్రీధర్, కొల్లి సుధాకర్, గద్దల సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చోడిశెట్టి సూర్యారావు వర్ధంతి



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ మాజీ చైర్మన్ దివంగత చోడిశెట్టి సూర్యారావు 17వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి జలవనులను శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు,ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ దివంగత చోడి శెట్టి సూర్యారావు విలువలతో కూడిన రాజకీయ నాయకుడని సుదీర్ఘం మున్సిపల్ చైర్మన్ గా అనేక పర్యాయాలు పనిచేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు
కార్యక్రమంలో మామిడి శెట్టి పెద్దిరాజు, వంగ నరసింహారావు, చోడిశెట్టి జ్ఞాన శంకర్, గండేటి వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి బాబు, చిన్నిమిల్లి గణపతి రావు, పొట్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు రాజనాల



విజయవాడ/ఏలూరు, మేజర్ న్యూస్ : విజయవాడ లోని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆఫీస్ లో జరిగిన ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏలూరు జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావుప్రసంగించారు. సభాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షు రాలు వైయస్ షర్మిల రెడ్డి, ఏఐసీసీ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ పాలక్ వర్మ జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ దండు బోయిన చంద్రశే కర్ ఏలూరు నగర కాంగ్రెస్ ప్రధాని కార్యదర్శి ప్రతాప బాల వెంకట సుబ్రహ్మణ్య శర్మ వీడియో సాంగ్ కోఆర్డినేటర్ యోహను రాజు మహిళా నేత పెద్దిరెడ్డి పద్మ ఉప్పు మురళీకృష్ణ వై నాగేంద్ర బాబు ప్రసాద్ రాటాలు రాజేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 6 నుండి రైతు సేవ కేంద్రల ద్వారా ధన్యం కొనుగోలు

**- జాయింట్ కలెక్టర్ టి.నిషా**



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** మధ్యవర్తులను నమ్మకొని మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న కనీసం మద్దతు ధరకు విక్రయించుకొని ఆదాయాన్ని ఆర్జించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాఆదివారం ఒక ప్రకటనలో రైతులకు సూచించారు. జిల్లాలో నవంబర్ 6వ తేదీ నుండి రైతుసేవ కేంద్రాలద్వారాధాన్యం కొనుగోలుకు 370 కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఖరీఫ్ 2024-25 రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరలు కల్పించాలనే లక్ష్యంతో ధాన్యం సేకరణలో నాణ్యత ప్రమాణాలకు లోబడివున్న ధాన్యానికి కనీసమద్దతుధర కల్పించడం జరుగుతుంద న్నారు. గతంలో ఉన్న రాండమైజేషన్ ప్రస్తుతం లేదని రైతు తమకు ఇష్టం వచ్చిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించుకుని విక్రయించుకునే వెసులుబాటు ఉందన్నారు. కనీస మద్దతు ధరలు ప్రస్తుత ఖరీఫ్‌లో సాధారణ రకం క్వింటాల్ ధాన్యానికి రూ.2300లు, 75 కేజీల ధాన్యానికి రూ.1725లు. గ్రేడ్ ఏ రకం క్వింటాల్ ధాన్యం రూ.2320లు, 75 కేజీల ధాన్యానికి రూ.1740లు గా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిం దన్నారు. ధాన్యం కొనుగోలు చేసే సమయంలో ప్రతి దశలోను (ఐదు సార్లు) రైతుల మొబైల్ ఫోన్లకు సంక్షిప్త సందేశా లు పంపించడంతో పాటుగా ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించదలచిన తేదీ,సమయంతో కూడిన కూపన్ రైతుకు అందజేయబడుతుందన్నారు. నిర్దేశించిన తేదిన సాంకేతిక నిపుణుడు రైతు కల్లం వద్దకు వచ్చి ధాన్యం నమూనాలను సేకరించి, కేంద్ర ప్రభుత్వ ఒవారు నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను విశ్లేషిం చడం జరుగుతుందని ఆయన అన్నారు. నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నట్లయితే సదరు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.

ధాన్యాన్ని కొనుగోలు చేసిన రైతు, లేదా నామిని నుంచి బయోమెట్రిక్ వేలి ముద్రలు తీసుకోవడం జరుగుతుందని, ధాన్యం వివరాలతో కూడిన రశీదు రైతుకు అందచే యబడుతుందన్నారు. ఈ వివరాలు అన్ని సమాచారం రూపంలో రైతు చరవాణికి సందేశం పంపబడుతుందన్నారు.

సేకరించిన ధాన్యాన్ని రైతు కోరిన రైస్ మిల్లుకు జిపిఎస్ కోఆర్డినేట్స్‌తో కూడిన వాహనాలలో రవాణా చేయబడుతుందన్నారు. స్వీకరించిన ధాన్యం యొక్క వివరాలు నేరుగా రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి పంపబడుతుందని అక్కడ నుంచే రైతు ఆధార్‌కు లింక్ అయిన బ్యాంకు ఖాతాకునేరుగా సొమ్ము జమ చేయడం జరుగుతుంద న్నారు. రైతులు బహిరంగ మార్కెట్లో తాము పండించిన ధాన్యానికి అధిక ధర లభించినట్లయితే అమ్ముకోవచ్చునని కానీ ఆ యొక్క ధాన్యం పరిమాణ వివరాలను సంబంధిత రైతు సేవ కేంద్రాలలో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.

## తల్లిని,చెల్లిని కోర్టు కీడ్చిన జగన్

మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా ఫించన్ సొమ్ము పెంపు, డీఎస్సీ, అన్న క్యాంటీన్, ఇన్పుట్ సబ్సిడీగా హెక్టార్‌కు25 వేలు వంటివి అమలు చేశారన్నారు. వచ్చే సంక్రాంతిలోపు ప్రతి పల్లెలో అభివృద్ధి కనిపించేలా ఎన్డీఏ ప్రభుత్వం 4500 కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు. ఆగర్తిపాలెం గ్రామంలో 98 లక్షలతో నేరుగా సురక్షిత మంచినీరు సరఫరా, 30 లక్షలతో సిమెంట్ రహదారులు, ఆగరులో లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దారు వై.దుర్గాకిషోర్ ,ఎంపీడీవో ఉమామహేశ్వర రావు,హౌసింగ్ డీఈ త్రిమూర్తులు, హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, పంచాయతీరాజ్ డిఇస్వామి,ఏఈ వి.శ్యాంబాబు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసు,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమణ,శ్రీనివాస్,మూర్తిబాబు సర్పంచి కావలి సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన బ్రిడ్జి ఆర్చ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

మొదటిపేజీ తరువాయి

శ్రీనివాస్‌వర్మ మాట్లాడుతూ చాలా చక్కగా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఆర్చి ఉందని ఇలాంటి మంచి పనులు చేయడానికి దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు అనంతరం పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షులు మంతెన రామరాజు మాట్లాడుతూ సుమారుగా 10 లక్షల సొంత వ్యయ తో బ్రిడ్జి ఆర్చ్‌ను నిర్మించడం అభి నందించ వలసిన విషయ మని అన్నారు.అనంతరం నూతన బ్రిడ్జి ఆర్చ్ ను ఏర్పాటు చేసిన నవుడు సురేష్‌ను ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణం రాజు, కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ,ఆంధ్రప్రదేశ్ ఏపీఐఐసీ,పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షులు మంతెన రామరాజు.పలువురు కలసి సురేష్‌ను పూలమాలతో,దుశ సాలవాలతో సత్కరించారు అనంతరం నవుడు సురేష్ మాట్లాడుతూ నవుడు సూర్యనారాయణ నవుడు రాము వారి జ్ఞాపకార్థంతో పాటు.కొత్తపేటలో వైంచేసిన శ్రీ లక్ష్మీ గణపతి దత్త సాయి ఆలయం.శ్రీ కోదండ రామాలయం.శ్రీ శ్రీ రాధా మదన మనోహర మందిరం. వారి ముఖద్వారంగ నామకరణ చేసామని కొత్తపేటలో ఉన్న దేవాలయాలకు గుర్తుగా ఆధ్యాత్మి కతకు చిహ్నంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయ నిర్మాణానికి 20,000 ఆర్థిక సహాయం అందించిన కొత్త కొండబాబు

**- ఆలయ కమిటీ సభ్యులకు**
**ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతులమీదుగా అందజేత**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపం వద్ద జగ్గంపేట మండలం సీతానగరంలో నిర్మాణం అవుతున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) 20000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులు కుడప సురేష్, సింగం ఫణీంద్ర, సందల శివలకు అందించారు.

ఎమ్మెల్యే నెహ్రూ చేతుల మీదుగా ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నవంబర్ 17వ తేదీ జగ్గంపేట మండలం సీతాన గరంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహో త్సవం జరుగుతుందని ఆలయ నిర్మాణంలో కొత్త కొండబాబు 20 వేల రూపాయలు విరాళం అందించి తోడ్పాటుని ఇచ్చారని నవం బర్ 17వ తేదీ 11 గంటల నుండి మహా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, రేఖ బుల్లి రాజు, తోలేటి సూర్యనారాయణ, ఉప్పలపాటి బుల్లబులు, ఉదయ భాస్కర్ చౌదరి, నీలం చక్రధర్ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నవంబర్ 26న మాల సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో ఛలో అమరావతి

**– జేపీసీ చైర్మన్ డాక్టర్ దేవి ప్రసాద్,మాలమహా సేన అలగ రవి కుమార్**




**ఏలూరు,మేజర్ న్యూస్:** అఖిల భారత మాల సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో నవంబర్ 26వ తేదీన గుంటూరు నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా బైబిల్ మిషన్ గ్రౌండ్ నందు మాలల మహా గర్జన సభకు తరలి రావాలని అఖిల భారత మాల సంఘాల జేపీసీ చైర్మన్, రిటైర్డ్ ఐఆర్ఎస్ డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్, మాలమహా సేన జాతీయ అధ్యక్షుడు అలగ రవి కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం స్థానిక లేడీస్ క్లబ్ నందు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన రాజ్యాంగ వ్యతిరేక యస్ సి, యస్ టి, రిజర్వేషన్ల వర్గీకరణ క్రిమిలేయర్ తీర్పును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సభలో గౌరవ అధ్యక్షులుగా రిటైర్డ్ ఐఏఎస్ జీఎస్ఆర్ కెఆర్. విజయ్ కుమార్, ఏఐఎమ్వ్యవస్థాపక అధ్యక్షులు, ఐపిఎస్ పివి సునీల్ కుమార్,మహాకవి బొనిగల రామారావు పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగ సభకు మాల జాతి అతిరధ మహారధులు, రాష్ట్రంలోని అన్ని మాల సంఘాల ఆధ్వర్యంలో జరుగు సభను జయప్రదం చేయాలని కోరారు. మాలలందరికి స్వాగతం పలుకుతున్నామని, ఈ సభకు మాల మేధావులు, మాల రాజకీయ నాయకులు, మాల ఉద్యోగులు, అంబేద్కర్ వాదులు, మాల విద్యార్థులు, మాల ఉద్యమకారులు లక్షలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాల మహాసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి



ఏలూరు,మేజర్ న్యూస్: 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతర ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా డిఎస్పి డి శ్రావణ్ కుమార్ ఆదేశాలపై టూ టౌన్ ఎస్సై లక్ష్మి నారాయణ,సిబ్బందితో 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్నటు వంటి రౌడీషీటర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ఏలూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్ నందు రౌడీ షీటర్ లకు ఎస్సై వ్యక్తిగతంగా ,సామూహికంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ లో భాగంగా రౌడీ షీటర్ లందరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని, ఎలాంటి సంఘవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనకూడదని, సమాజంలో శాంతి సామరస్యాలకు విఘాతం కల్పించకూడదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనకూడదని అందరూ మంచి నడవడికను కలిగి ఉండి సత్ప్రవర్తన కలిగి ఉండాలని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించమని ఎస్ఐ హెచ్చరించారు.

# రెండవ రోజు 'దేశం' సభ్యత్వాలు నమోదు



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఆదివారం పట్టణంలోని 31వ వార్డు పాలూరు బాబ్జి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను చేర్పించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని, సభ్యత నమోదును ప్రారంభించారు.పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ,కొల్లు పెద్దిరాజు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్,కలిగినీడి దుర్గాధత్,వాతాడి ఉమామహేశ్వరరావు,పంపన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడి



**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** కుక్కునూరు సిఐ రమేష్ బాబు ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై రామకృష్ణ వారి సిబ్బందితో కలిసి పెదరాయగూడెంలో కోడిపందాల స్థావరాలపై దాడి చేసి పొలగాని శివప్రసాద్ పొలగాని రాంబాబు కటారి వెంకటేశ్వర్లు అను ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 2 కోడిపుంజులు,3500 రూపాయలు స్వాధీన పరచుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక పోలీసులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# స్వచ్ఛభారత్ నిర్వహించిన పోలీసులు






**కైకలూరు, మేజర్ న్యూస్,** పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని కైకలూరు పట్టణంలోని బాలుర వసతి గృహం నందు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ, ఎస్ఐ వారి సిబ్బంది,హాస్టల్ అధికారులు వారి సిబ్బంది కలిసి పాల్గొని హాస్టల్ చుట్టుపక్కల ప్రదేశాలు పరిశుభ్రం చేసినారు. పోలీస్ అధికారులు మాట్లాడుతూ మనం ఉండే ప్రదేశా న్ని శుభ్రపరచుకోవటం వలన ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛమైనగాలి నీరు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రతి మనిషి జీవించాలని కోరారు.

# ఆలయ కమిటీల్లో నాయి బ్రాహ్మణులకు చోటు పట్ల హర్షం



కైకలూరు,మేజర్ న్యూస్, రాష్ట్ర ఆలయ కమిటీలో నాయి బ్రాహ్మణులకు చోటు కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి,ఎన్డి ఏ కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికారి కమిటీ సభ్యులు లంక రత్నారావు,నియోజకవర్గ సేవా సంఘం అధ్యక్షులు కొత్తపల్లి విజయ్ కుమార్,నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు ధన్యవాదములు తెలియజేసినారు. ఈ సందర్భంగా లంక రత్నారావు మాట్లాడుతూ ఆలయ పాలక కమిటీల్లో నామినేట్ చేసేందుకు శాసనసభలో మంత్రి వర్గం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి రాష్ట్రములో ఉన్న నాయి బ్రాహ్మణులు అందరూ చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని మరోసారి రుజువు చేసినారు బీసీ ఏ కులానికి చెందిన నాయి బ్రాహ్మణులు దేవాలయ పాలకవర్గం కమిటీలో సభ్యులుగా ఒక్కరికి అవకాశం కల్పించటం ద్వారా కూటమి ప్రభుత్వం బీసీలకు పెద్ద పేట వేసిందని వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# గుడిపాటి లలితకు ఎ.ఎన్. ఆర్.అవార్డు అందజేత

**ఏలూరు,మేజర్న్యూస్:**అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భముగా రామకృష్ణాపురంలోని సాహిత్య మండలి పులాభొట్ల శ్రీరామ మూర్తి ప్రాంగణంలో ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. సినీ విజ్ఞాన విశారద,అక్కినేని నాగేశ్వరరావు పురస్కార వ్యవస్థాపకులు ఎస్.వి రామారావు సభాఅధ్యక్షుల గా వ్యవహరిస్తూ గత 10 సంవత్సరాలుగా కళాత్మకంగా ప్రక్షాతి గాంచిన కళా కారులు అవార్డును అంద జేస్తున్నామని తెలిపారు.

ఎ.ఎన్.ఆర్ అవార్డు ను గరికపాటి ఆర్ట్స్ థియేటర్స్ ద్వారా ప్రతీ సంవత్సరం ఇవ్వడం తనకు ఎంతో ఆనందంగా వుందని, ఈ అవకాశాన్ని కల్పించిన ఎస్వీ రామా రావుకి,కళా కారులకు సంస్థ అధ్యక్షులు గరికపాటి కాళిదాసు కృతజ్ఞతలు తెలిపారు. పురస్కార గ్రహీత రొటీరియన్ డా.గుడిపాటి లలిత తనను ఎ.ఎన్.ఆర్ పురస్కారానికి ఎంపిక చేయటం ఆనంద దాయకం అన్నారు. పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయము కీర్తి పురస్కార గ్రహీత గరికపాటి కాళిదాసు నాటక కళా పరిషత్‌లు ద్వారా వివిధ కళా పురస్కారాలను గ్రహించుట ముదావహమని పండిత వరాన్యులు గుండు సుబ్రహ్మణ్య దీక్షితులు కొనియాడారు. ఈ సభలో లయన్ డా.సరస్వతి,డా.పి సుబ్బలక్ష్మి, ఆత్మీయ అతిథులు మొహమ్మద్ ఖాజావళి,పెదపాటి రామ కృష్ణ ప్రసంగించారు. వేదుల



జయలక్ష్మి,గుడిపాటి రత్న శిరీష ఆలపించిన అమ్మవారి కీర్తనలు ఆహుతులను ఎంతో ఆకట్టు కున్నాయ్.

పి.సుధీర్ (కీబోర్డ్),కె.కల్యాణ్ (తబలా) వాయిద్య సహకారం అందించారు. ఎం.వి.ఆర్.ఎన్ శర్మ (గురుశర్మ) స్వాగతంతో సభ ప్రారంభం కాగా, సాహిత్య మండలి ప్రధాన కార్యదర్శి పుల్లాబోట్ల పురుషోత్తమరావు వందన సమర్పణ చేశారు.

# సామాజిక కార్యకర్త ఎస్.డి.నాజర్ పాషాకు ప్రతిష్టాత్మక 'సేవారత్న' జాతీయ అవార్డు





**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** ప్రముఖ సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్‌చేతఅత్యంతప్రతిష్టాత్మక'సేవారత్న' జాతీయఅవార్డును టి.నర్సాపురం గ్రామానికి చెందిన సామాజికకార్యకర్త ఎస్‌డి నాసర్‌పాషా అందుకున్నారు .బహుజన సాహిత్య అకాడమీ (బి.ఎస్.ఏ) 2024 సంవత్సరానికి గాను ప్రకటించిన ఉత్తమ సామాజిక సేవకుల అత్యంత ప్రతిష్టాత్మక జాతీయ సేవా రత్న అవార్డును ఆదివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అందుకున్నారు.ఏలూరుజిల్లా టి.నర్సాపురానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త (సింగరేణి సేవాసమితి సభ్యులు) సింగరేణి కార్మిక నాయకులు ఎస్‌డి నా సర్ పాషా ఈ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ మాట్లాడుతూ అవార్డు బాధ్యతను మరింత పెంతుందని, అందుకు తన సాహిత్య జీవితమే ఉదాహరణ అన్నారు.సంస్కార వంతమైన జీవితం ఎన్నోకీర్తిశిఖరాలను అదిరోహించ వచ్చనితెలిపారు.భూమిలో విత్తనములా అవకాశాలను అందించుకుని మొలకెత్తాలని పైకి ఎదగాలని అన్నారు. తాను రచించిన 'తిరిగిచూడు',కాపాడరా కల్ప వల్లిని పూజించారా పుడమి తల్లిని పాటలను పాడి సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అవార్డు స్ఫూర్తితో పాషా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు.బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, కవులకు రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు ఈఅవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ లోని అన్ని జిల్లాల నుండి సుమారుగా మూడు వందల మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారని తెలిపారు.సామాజిక సేవలో ఎంతగానో తనను ప్రోత్సహిస్తున్న సింగరేణి ఉద్యోగులకు సంస్థకు అవార్డును అంకిత మిస్తున్నాట్లు తెలిపారు.

ఆంధ్ర తనకు జన్మనిచ్చిందని ఉపాధి కల్పించి తెలంగాణ పునర్జన్మనిచ్చిందని ఈ రెండు రాష్ట్రాల ప్రజలకు తను ఎంత గానో రుణ పడి వుంటానని తెలిపారు. అవార్డు అందజేసిన వారిలో బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం గౌతమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్, గౌడ్ బాదే వెంకటేశం, ఫణి కుమార్,ప్రముఖ కన్నడ అనువాదరచయిత్రి వెంకమ్మ,ఎస్ఐ థామస్ రెడ్డి,తిరుపతి,నల్లా జ్యోతి,కోయిల,నాసర్‌పాషా కుటుంబ సభ్యులు జమీలా బేగం,హుమాయూన్ తది తరులు పాల్గొన్నారు.



# నవంబర్ 6 వరకు గ్రాడ్యుయేట్స్ ఓటు నమోదు : తాసిల్దార్

**నరసాపురం,మేజర్‌న్యూస్ :** యంయల్ సి గ్రాడ్యుయేట్స్ ఓటు నమోదు నవంబర్ ఆరో తేదీతో ముగుస్తుందని తాసిల్దార్ రాజరాజేశ్వరి తెలిపారు. 2021 నవంబర్ 1కి డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు ఓటు నమోదుకి అర్హులని ఆమె తెలిపారు. ఓటర్ ఐడి కార్డ్,పాసుపోర్టు సైజు ఫోటో ఆధార్ కార్డు,డిగ్రీ ప్రొవిజనల్ గజిటెడ్ అధికారి చే ధ్రువీకరించబడిన సర్టిఫికెట్లు తీసుకురావాలన్నారు.తాసిల్దార్ కార్యాలయంతో పాటు,మున్సిపల్,ఎంపీడీఓ, ఎంఈఓ కార్యాలయాల్లో ఓటు నమోదుకు అవకాశం ఉన్నట్లు తాసిల్దార్ తెలిపారు. గతంలో ఓటర్‌గా నమోదైనప్పటికీ మారిన నిబంధనలు దృష్ట్యా అర్హత కలిగిన అందరూ తిరిగి నమోదు చేయించుకోవాలని తాసిల్దార్ రాజరాజేశ్వరి తెలిపారు.

# పేదలకు అందని ఉచిత ఇసుక ?

– రూ.2వేల నుండి రూ.2500 వరకు అక్రమార్కుల దోపిడి

– ఉచిత ఇసుక నిబంధనలు తెలుసుకోని ఇసుకాసురులు

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** పేదల అవసరాలకు ఇసుక ఉచితంగా తీసుకువెళ్ళవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన గంటల్లోనే ఇసుకసురులు అక్రమాలకు తెర లేపుతున్నారు. పేదల కోసం పెట్టిన ఉచిత ఇసుక నిబంధనలు పక్కదారి పడుతున్నాయి. దీంతో పేదలకు ఉచితంగా ఇసుక దొరికే పరిస్థితి కానరావడం లేదని పలువురు పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పేద ప్రజల అవసరాలకు ఉచితం అని చెప్పిన అది తెచ్చుకోవడానికి పెద్ద సమస్య ఏర్పడింది. ఇసుక ఉచితం అనేసరికి అక్రమార్కులు ఎక్కువైపోతున్నారు. ప్రజల సొంత అవసరాలకు తీసుకొని తీసుకువెళ్లొచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయం ప్రజలకు అల్ప సంతోషమే మిగిల్చింది. ఇసుక పాలసీలో నిబంధనలు సవరిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయంతో పేద మధ్యతరగతి ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేశారు. కానీ ప్రజలకు ఇసుక భారంగా మిగిలిందని ఆరోపిస్తున్నారు. మండలంలోని నందాపురం, మెట్టగూడెం గ్రామల్లో ఉన్న వాగుల నుండి ఇసుకను తరలిస్తున్నారు. గతంలో తీసుకున్నట్టుగానే పేదల దగ్గర నుండి రూ. 2వేల నుండి రూ. 2500 వరకు వసూలు చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా పేదలకు ఉచితంగా ఇసుక ఎక్కడ దొరుకుతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఉచిత ఇసుక విధానం విధి విధానాలు పూర్తిగా తెలియని అక్రమార్కులు పేదలను దోచుకుంటున్నారని పలువురు విమర్శిస్తున్నారు.ఉచితఇసుక విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెబుతున్నారు. ఉచిత ఇసుక



విధానం తెలియక అరకిలోమీటర్ దూరం కూడా లేనిచోట అక్రమార్కులు రూ.2500పేదల దగ్గర వసూలు చేస్తున్నారని మండిపడుతున్నారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి అధికారి వరకు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. దీనికి తోడు ట్రాక్టర్లు అధిక స్పీడుతో నడపడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎక్కువ ట్రిప్పులు పడాలని ఉద్దేశంతో డ్రైవర్లు ఇష్ట రాజ్యంగా ట్రాక్టర్ నడుపుతున్నారని అటువంటి వారిపై పోలీసుల చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బుట్టాయిగూడెం ప్రధాన సెంటర్లో ఓవర్ స్పీడ్ తో ఇసుక ట్రాక్టర్లు నడపడంతో పాఠశాల కళాశాల హాస్టల్ విద్యార్థులు ఉద్యోగులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఓవర్ స్పీడ్ తో నడుపుతున్న ట్రాక్టర్ డ్రైవర్ల కు పోలీస్ అధికారులు హెచ్చరికలు జారీ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఉజ్వల యోజన - కుటుంబంలో వెలుగు

– శాసనసభ్యులు చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** స్థానిక శ్రీచిన్నయ్య సూరి హెచ్ పి గ్యాస్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన "వికసిత భారత్ " కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో ఉచిత గ్యాస్ కనెక్షన్లు మంజూరైన లబ్ధిదారులకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు,జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ తో కలిసి లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రూ. 22 కోట్లు పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకొచ్చినట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తూ వచ్చిందని గుర్తు చేశారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేపట్టనున్నట్లు వెల్లడించారు. తాను ప్రతిపక్షంగా 8 సంవత్సరాలు ప్రజల మధ్యన గడిపానని ప్రజల కష్టాలు తనకు తెలుసునని కాబట్టే తన మండలంతో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి తనకిచ్చిన ఈ గెలుపుకి సార్థకత చూపించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలంతా తనకీఈ గొప్ప అవకాశాన్ని కల్పించారని అభివృద్ధి సంక్షేమం అందించి వారి రుణం తీర్చుకుంటానని అన్నారు. గడ్డమణుగు రవికుమార్ మాట్లాడుతూ తమ ప్రియతమ నేత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ ఉజ్వల యోజన పథకం ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి ఉచిత గ్యాస్ కనెక్షన్ అందించాలి అనే లక్ష్యంతో ప్రతి కుటుంబానికి గ్యాస్ కనెక్షన్ అందిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే కలుషిత రాజకీయాలకు ప్రజలు స్వస్తి చెప్పి అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి సహకరిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే కూటమి ప్రభుత్వాన్ని జనసేన పార్టీ అభ్యర్థి చిర్రి బాలరాజును గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అర్హులైన 110 కుటుంబాల లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు చిర్రి బాలరాజు, రవికుమార్ చేతుల మీదిగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, జీలుగుమిల్లి, తాటాకులగూడెం సర్పంచ్‌లు చిర్రి జగదాంబ, వనమ రాంబాబు, రాయి సత్యనారాయణ,హెచ్.పీ గ్యాస్ డీలర్ పైదా దుర్గ, పైదా జగదీష్, మేనేజ్మెంట్ నేలటూరి అప్పారావు, నేలటూరి మోహన్, కక్కిరాల ఉపేంద్ర, కొప్పుల సత్యనారాయణ, కక్కిరాల మురళి కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో అడిషనల్ డీజీ చంద్రశేఖర్



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న వెంకన్న ఆలయానికి ఆదివారం సాయంత్రం ఢిల్లీ ఇంటెలిజెన్స్ బ్యూరో అడిషనల్ డీజీ చంద్రశేఖర్ దంపతులు ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు పండితులు పూర్ణ కుంభ స్వాగతం పలుకుగా స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

అనంతరం ఆలయ ముఖ మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను సమర్పించారు. ఆలయ ఏఈఓ నటరాజ్ స్వామి వారి జ్ఞాపకను అందించారు.

# ఏలూరు కొత్త బస్టాండ్‌లో అన్ని బస్సులు ఆపాలి

**– సిఎం రవాణా శాఖ మంత్రి,ఆర్టీసి ఎండి,జిల్లా కలెక్టర్, ఏలూరు ఆర్టీసీ ఆర్ఎం, రవాణాశాఖ ఉన్నతా ధికారులకు నోటీసులు**
**– పంపిన ఆంధ్ర,తెలంగాణ హైకోర్టుల సీనియర్ న్యాయవాది జి.రోనాల్డ్ రాజు**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్ర మైన ఏలూరు నగరంలో ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్టాండ్‌కు పగలు, రాత్రి అన్ని ఆర్టీసీ సర్వీసులు వచ్చే విధంగా చర్యలు తీసు కోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్, తెలం గాణ రాష్ట్రాల హైకోర్టుల సీనియర్ న్యాయవాది జి.రోనాల్డ్ రాజు రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు నోటీసులు జారీ చేశారు. ఇటు విజయవాడ వైపు నుండి, అటు విశాఖపట్నం వైపు నుండి వచ్చే అన్ని రకాల ఆర్టీసీ సర్వీసులు ఏలూరు కొత్త బస్టాండుకు వచ్చే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, రవాణా శాఖ కమిషనర్, ఏపీఎస్ఆర్టీసీ ఎండి, జిల్లా కలెక్టర్, నేషనల్ హైవేస్ అథారిటీ పీడికి,ఏలూరు జిల్లా డిటిసి,ఏలూరు ఆర్టీసీ రీజినల్ మేనేజర్, డిపో మేనేజర్ తదితర అధికారులకు న్యాయవాది నోటీసులు జారీ చేశారు. పగలు,రాత్రి సుదూర ప్రాంతాల నుండి ఏలూరు బస్టాండ్ కు చేరుకోవాల్సిన ప్రయాణికులు ఆర్టీసీ సర్వీసులు సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పిల్లలు, వృద్ధులు,మహిళలు ఏలూరు బస్టాండ్‌కు వచ్చి,వారి ప్రాంతాలకు వెళ్లడానికి అనేక వ్యయ,ప్రయాసల కోర్చి,పగలు,రాత్రి ఇబ్బందులు పడుతున్నరని తెలిపారు. విశాఖపట్నం, హైదరాబాదు తదితర సుదూర ప్రాంతాల నుండి, రాత్రిపూట విజయవాడ వైపు నుండి, రాజమండ్రి వైపు నుండి వచ్చే ప్రయాణికులు అటు ఆశ్రం ఆసుపత్రివద్ద, ఇటు హనుమాన్ జంక్షన్‌లో బస్సులు ఆపడం వలన,ఏలూరు కొత్తబస్టాండ్‌కు రాకపోవడం వలన ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని రోనాల్డ్‌రాజు ఆనోటీసులో పేర్కొన్నారు.

అర్ధరాత్రి వచ్చే ప్రయాణికులు ఆశ్రం ఆసుపత్రి వద్ద,హనుమాన్ జంక్షన్‌లో దిగి తిరిగి ఏలూరు కొత్త బస్టాండ్ కు చేరుకోవడానికి ఆటోలు, బస్సులు లేక,ఆటోలు కొన్ని ఉన్నా వాళ్లు ఎంత అడిగితే అంత ఛార్జీలు భరించలేక, పిల్లలు వృద్ధులు మహిళలు భయపడుతూ, నిల్చునే, కూర్చునే వీలు లేని పరిస్థితులలో, రక్షణ కరువై పలు సమస్యలు గత కొన్ని సంవత్సరాలుగా ఎదుర్కొంటున్నారని తెలిపారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ ఉన్నతాధికారులు, జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే అన్ని ఆర్టీసీ సర్వీసులు ఏలూరు కొత్త బస్టాండ్ కు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల సౌకర్యార్థం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సీనియర్ న్యాయవాది రోనాల్డ్ రాజు ఇచ్చిన నోటీసులో పేర్కొన్నారు.

# పోలీసులు ఆరోగ్యకరంగా ఉంటేనే మెరుగైన సేవలు





**– జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్**

**ఏలూరు,మేజర్ న్యూస్:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఆదివారం జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ఉచిత వైద్య శిబిరంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరమును ఆశ్రమ హాస్పిటల్స్ సిబ్బంది ఆంధ్ర హాస్పిటల్ ఏలూరు వారు స్టార్ డెంటల్ వారు శ్రీ డెంటల్,వాసన్ ఐ కేర్ వైద్యాధికారులు,పలు వైద్య సంస్థల వారు పాల్గొని ఉచిత పరీక్షలు, మందులను సరఫరా చేశారు. వైద్య పరీక్షలను నిర్వహించుకుని వైద్యాధికారుల వద్ద న్యూట్రిషన్ డైట్ ,వ్యాయామం అనే అంశాలలో కౌన్సిలింగ్‌ను తీసుకోవాలని,పోలీస్ సిబ్బంది ఆరోగ్యకరంగా ఉంటేనే సమాజంలో మెరుగైన సేవలను అందించగలుగుతామని తెలిపారు.

ఈ వైద్య శిబిరాన్ని నిర్వహణకు జిల్లా అదనపు ఎస్పీఅడ్మిన్ఎన్ సూర్యచంద్రరావు,ఏఆర్ అదనపు ఎస్పి ఎన్ఎస్ ఎస్ శేఖర్ ,ఏ.ఆర్ డిఎస్పి శ్రీహరి,ఆర్.ఐ పవన్ కుమార్,పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేసిన నేపథ్యంలో అధికారులు అందర్నీప్రత్యేకంగా జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యాధికారులు ఆశ్రమ హాస్పిటల్ నుండి సాయి శ్రీనివాస్ డీజీఎం,పి దుర్గాప్రసాద్ పి.ఆర్.ఓ పాల్గొని కార్డియాలజీ జనరల్ మెడిసిన్ గైనకాలజిస్ట్ జనరల్ సర్జన్ ,ఈసీజీలపై వైద్య సేవలను అందించారు. ఆంధ్ర హాస్పిటల్ వైద్యాధికారులు ఎస్ మురళీకృష్ణ,వారి సిబ్బంది పాల్గొని ఆర్థో జనరల్ సర్జరీ జనరల్ మెడిసిన్ కార్డియాలజిస్ట్ డెంటిస్ట్ ఈసీజీ బీపీ షుగర్ వ్యాధులలో వైద్య పరీక్షలను నిర్వహించారు. స్టార్ డెంటల్ హాస్పిటల్ నుంచి డాక్టర్ ఎస్ ఎస్ పాల్గొని డెంటిస్టులపై వైద్య పరీక్షలను నిర్వహించారు. వాసన్ ఐ కేర్ హాస్పిటల్ నుంచి డాక్టర్ శ్రావణి పాల్గొని కంటిచూపులో సిబ్బందికి వైద్య పరీక్షలను నిర్వహించారు. శ్రీ డెంటల్ డాక్టర్ నాగభూషణం పాల్గొని దంత పరీక్షలను సిబ్బందికి నిర్వహించి పలు సూచనలు సలహాలు,మందులను ఉచితంగా అందజేసిన వైద్యాధికారులు.

ఈ కార్యక్రమంలో ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు ,ఏలూరు ట్రాఫిక్ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,ఆర్.ఎస్ .ఐలు పోలీస్ సిబ్బంది హోమ్ గార్డ్‌లు వారి కుటుంబ సభ్యులు రాష్ట్ర పోలీసు అధికారులసెక్రెటరీనాని,జిల్లా పోలీసు అధికారులు, సంఘం సభ్యులు నాగేశ్వరరావు,శానం రమేష్‌బాబు పాల్గొన్నారు

# దంపతులపై దాడికి తెగబడ్డ దుండగులు

**– 3 కాసుల గొలుసు దోపిడి**
**– చికిత్స పొందుతున్న భార్య,భర్త**



**పెంటపాడు/తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్** వివాహానికి వెళ్లి తిరిగి వస్తున్న దంపతులపై గుర్తు తెలియని ముగ్గురు దొంగలు దాడి చేసి గాయపరిచి బంగారం దోచుకునిపోయారు. తాడేపల్లిగూడెం రూరల్ ఎస్సై ప్రసాద్ తెలిపిన కథనం ప్రకారం తాడేపల్లిగూడెంకు చెందిన గంగుల నాగరాజు సత్యవతి దంపతులు భీమవరం వివాహానికి వెళ్లి శనివారం రాత్రి తిరిగి ఇంటికి వస్తూ ఉండగా మార్గమధ్యంలో ముగ్గురు గుర్తు తెలియ దుండగులు వారిపై దాడి చేశారు. పెంటపాడు మండలం ముదునూరు గ్రామ సమీపంలో సత్యవతి మెడలో ఉన్న 3 కాసుల బంగారపు గొలుసును దోచుకున్నారు. ప్రతిఘటించిన భార్యాభర్తలను కొంత దూరం ఈడ్చుకొని వెళ్లడంతో వారికి గాయాలయ్యాయి. దంపతులు ఇరువురు వైద్య సహాయం కోసం తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దంపతుల నుండి వివరాలు సేకరించి కేసు నమోదు చేసినట్లు తాడేపల్లిగూడెం రూరల్ ఎస్సై ప్రసాద్ తెలియజేశారు.

## 'బుద్ధరాజు' సౌజన్యంతో 130 మందికి వస్త్రాలు పంపిణీ



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** మానవతా సంస్థ భీమవరం మండల శాఖఆధ్వర్యంలో యలమంచిలి మండలం,నేరేడుమిల్లి గ్రామంలో దీపావళి పండుగ పురస్కరించుకుని స్వర్గీయబుద్ధరాజు సూర్య నారాయణ రాజు 17వ వర్ధంతి, సందర్భంగా వారి కుమారుడు, మానవతా సంస్థ భీమవరం శాఖ చైర్మన్ బుద్ధరాజు వెంకటపతి రాజు వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో పేద కుటుంబాల వారికి నూతన వస్త్రాలు అందించే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన సంస్థ ఉపాధ్యక్షులు కె వి ఎస్ ఎన్.రాజు,కో –చైర్మన్ కారుమూరి నరసింహమూర్తి (బాబు), డైరెక్టర్ ఇందుకూరి ప్రసాదరాజు, కోశాధికారి గ్రంధి కుమార వరప్రసాద్, యలమంచిలి మండలం మానవతా సంస్థ అధ్యక్షులు దేగల వెంకటేశ్వరరావులు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బుద్ధరాజు వెంకటపతి రాజు తన జన్మస్థలమైన నేరేడుమిల్లి గ్రామంలో తన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో దీపావళి పండుగ పురస్కరించుకుని వారి కళ్ళల్లో వెలుగులు చూడాలని ఉద్దేశంతో,తన తండ్రి బుద్ధరాజు సూర్యనారాయణ జ్ఞాపకార్థంగా 130 మంది పేదవారికి నూతన వస్త్రాలు అందించే కార్యక్రమం నిర్వహించడం స్ఫూర్తిదాయక మని,ఈ కార్యక్రమం మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం నిర్వహించడం మానవతా సంస్థ సభ్యులకు స్ఫూర్తి నిచ్చిందని అన్నారు. ముందుగా వారి మాతృమూర్తి బుద్ధరాజు సీతమ్మ ను సంస్థ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమానికి సంస్థ ఎగ్జిక్యూటివ్ మెంబర్అల్లుశ్రీనివాస్‌వ్యాఖ్యాతగా వ్యవహరించి సభ కార్యక్రమం నిర్వహించారు.ఈపంపిణీ కార్యక్రమంలో సిహెచ్.రామకృష్ణం రాజు,డాక్టర్ గోపిరాజు, దీప్తి దంపతులు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 11 మందికి సిఎం సహాయ నిధి రూ.3.20 లక్షలు

**– చెక్కులు అందించిన మంత్రి డాక్టర్ 'నిమ్మల'**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** మంత్రి కార్యాలయంలో నిరుపేదలైన 11 మందికి ముఖ్యమంత్రి సహాయ సహాయ నిధి కింద రూ. 3.20 లక్షల చెక్కులను రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలైన రోగుల వైద్యానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకుండా ఎగ్గొట్టిందన్నారు.ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించు కున్న పేదలు, మధ్యతరగతి వర్గాలకు బిల్లుల చెల్లించవద్దని గత ప్రభుత్వం మానవత్వం లేకుండా మెమో ఇచ్చారని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న పేదలు మధ్య తరగతి వర్గాలు వైద్యానికి డబ్బులు చెల్లించాల్సి వచ్చేదన్నారు.రాష్ట్రాన్ని కష్టాలు నష్టాల్లో నుంచి బయట పడేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కష్టపడు తున్నారని మంత్రి రామా నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్‌నాయకులు పెచ్చేట్టి బాబు,జీవి,కర్నెనిగౌరునాయుడు,మహమ్మద్‌జానీ, అల్లంతాతాజీ, మామిడి శెట్టి పెద్దిరాజు,ముచ్చర్ల శ్రీనివాస్, చింత సత్తిబాబు, బీరక ప్రసాద్,కోడి విజయభాస్కర్,రాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు పని కార్మికులకు పక్కా గృహాలు నిర్మించాలి




ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరులో మాజీ ఎమ్మెల్యే సీపీఐ నాయకులు అత్తులూరి సర్వేశ్వరరావు స్థాపించిన ఏఐటీయూసీ అనుబంధ పొగాకు పని వారల సంఘంలో ఉన్న కార్మికులకు ఇండ్ల స్థలాలు లేని వారికి స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని ఏఐటియుసి జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు స్థానిక శాసనసభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం పొగాకు పనివారల సంఘం జనరల్ బాడీ సమావేశం యూనియన్ నాయకులు గోళ్ల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశం ఇటీవల మరణించిన యూనియన్ అధ్యక్షులు జోగి నాగేశ్వరరావుకు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపింది. జోగి నాగేశ్వరరావు స్థానంలో సంఘం అధ్యక్షులుగా బి పోతురాజుని సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ పొగాకు పనివారిలో ఎక్కువమంది అనారోగ్యానికి గురవుతున్నారని వారికి సంబంధించి 50 సంవత్సరాలు పూర్తవగానే వృద్ధాప్య పెన్షన్ ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

సమావేశంలో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లడుతూ ఈనెల 31వ తేదీన ఏఐటీయూసీ 105వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా స్థానిక వై ఎం హెచ్ ఏ సెంటర్లో ఏ ఐ టి యు సి పతాకాన్ని ఉదయం 9:30 గంటలకు ఆవిష్కరించడం జరుగుతుందని డాంగే, వెంకటేశ్వరరావు తెలిపారు. సమావేశంలో సంఘం కార్యదర్శి పుప్పాల శ్రీనివాసరావు కోశాధికారి చింతపల్లి కూర్మా రావు,బాపిరాజు,చిన్ని, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

# మొక్కజొన్న విత్తన కంపెనీల మోసాలు అరికట్టాలి

**– విత్తన రైతులకు సీడ్ కంపెనీల నుండి అగ్రిమెంట్స్ ఇప్పించాలి**



**ఏలూరు,మేజర్న్యూస్:** మొక్కజొన్న విత్తన రైతులకు సీడ్ కంపెనీల నుండి అగ్రిమెంట్స్ ఇప్పించాలని, మొక్కజొన్న సీడ్ కంపెనీల మోసాలు అరికట్టాలని, విత్తనరైతుల సమస్యలు పరిష్కారం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆదివారం స్థానిక అన్నే భవనంలో విత్తన రైతుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు,జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధికంగా మొక్కజొన్న విత్తన ఉత్పత్తి పంట సాగు జరుగుతున్నదని చెప్పారు.మొక్కజొన్న విత్తన కంపెనీలు ఆర్గనైజర్ల ద్వారా రైతులకు మొక్కజొన్న విత్తనాలు ఇస్తున్నారన్నారు. కంపెనీలు చెబుతున్న దిగుబడులు రాక ప్రతి ఏటా విత్తన రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

విత్తనాలు ఇచ్చే సందర్భంలో చెబుతున్న దిగుబడులకు పంట సాగు చేసిన తర్వాత వచ్చే దిగుబడులకు సంబంధం ఉండడం లేదన్నారు. అధిక దిగుబడులు వస్తాయని ఆశ చూపి రైతులతో విత్తన పంట సాగు చేయిస్తున్నారని వివరించారు. నష్టాలు వస్తున్న సందర్భాలలో సీడ్ కంపెనీలు స్పందించకుండా, నష్టపరిహారం ఇవ్వకుండా రైతులను మోసగిస్తున్నాయని విమర్శించారు.

## జంగారెడ్డిగూడెంలో షీటర్లకు కౌన్సిలింగ్



**జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో 50 మందికి పైగా రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహిం చారు. జంగారెడ్డిగూడెం సర్కిల్ నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే ఎస్పీ ఆదేశాల మేరకు పాత నేరస్థులు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తూ మీరు చేస్తున్న రౌడీయిజాల. అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షింది లేదని పోలీసులు స్పష్టం చేశారు. ఎక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్ప డినా చర్యలు తప్పవని పోలీస్ అధికారులు రౌడీ షీటర్లను హెచ్చరించారు.

పోలీస్ శాఖ ఆదేశాలు, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజాశాంతికి భంగం కలిగిస్తే రౌడీషీట ర్లపై పీడీ యాక్ట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు అంతేకా కుండా ఎవరైనా సత్ప్రవర్తన మార్చుకోకుండా శాంతిభద్ర తలకు విఘాతం కలిగిస్తే అనుమానితుల కదలికలను పోలీస్ శాఖ గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచుతోందని, జాగ్రత్తగా ఉండాలని జంగారెడ్డిగూడెం పోలీసులు రౌడీ షీటర్లకు హితవు పలికారు.

# ఎమ్మెల్యే ధర్మరాజుపై చేస్తున్న దుష్ప్రచారాలు మానుకోవాలి

**ఏలూరు,మేజర్న్యూస్:** ఉంగుటూరు శాసనసభ్యుడిపై నీలి మీడియా చేస్తున్న దుష్ప్రచారాలు మానుకోవాలని జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన టిడిపి బిజెపి కూటమిగా ఏర్పడి ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 4 నెలల పూర్తికాలేదు. అప్పుడే వైయస్సార్సీపీ నాయకులు ఉంగుటూరులో కూటమి శాసనసభ్యుడుపై దుష్ప్రచారాలు చేయడం సమంజసం కాదని ఆయన మండిపడ్డారు.

తన సొంత ఆస్తిలోంచి సగం దాన ధర్మాలకే అందిస్తున్న శాసనసభ్యుడు పత్సమట్ల ధర్మరాజుపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. జనసేన పార్టీ ప్రశ్నించడానికి వచ్చిన పార్టీ అని,ఎటువంటి అవినీతి జరక్కుండా చూసే పార్టీ అని ఎద్దేవా చేస్తున్న పార్టీలు వారి అవినీతి మరకలను జనసేనకి పూయాలని నీలిమీడియా ప్రయత్నాలు చేస్తుంది.

గత ఐదేళ్లుగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోని ఉంగుటూరు నియోజకవర్గాన్ని శాసనసభ్యుడు పట్సమట్ల ధర్మరాజు అభివృద్ధి చేయడం చూసి దానికి అడ్డుపడడానికి ఇటువంటి దుష్ప్రచారాలు చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేవలం బట్టన్ నొక్కడానికే పరిమితం అయ్యి రాష్ట్ర అభివృద్ధికోసంఎటువంటి కార్యక్రమాలను నిర్వహించ




లేదన్నారు. సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక బురదజల్లే ప్రయత్నం చేస్తున్న నీలి మీడియాపై ఘాటుగా స్పందించారు. మీడియా సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా,నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్,నగర ఉపాధ్యక్షులు సుందరనీడి వెంకట దుర్గా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కావూరి వాణిశ్రీ, కార్యదర్శి ఎట్రించి ధర్మేంద్ర, మీడియా ఇంచార్జీ జనసేన రవి తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు 'లంక'



**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని గుండుగోలు కుంట గ్రామంలో పార్టీ కార్యకర్త అలివేల రాంప్రసాద్ కుమారుడు పుట్టినరోజు వేడుకలలో పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయ,టిడిపి నాయకులు మట్టపర్తి రూపేష్ కుమార్ (బద్రి),వీరంకి వెంకన్న బాబు,ఏపూరి కిషోర్,బోట్ల సాయి,టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో రౌడీషీటర్లు పాల్గొనొద్దు



ఏలూరు,మేజర్న్యూస్:డిఎస్పి డి.శ్రావణ్ కుమార్ ఆదేశాలపై ఏలూరు 1టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సిబ్బందితో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆదివారం ఉదయం 10 గంటలకు పోలీస్ స్టేషన్ నందు రౌడీ షీటర్లకు ఎస్సై వ్యక్తిగతంగా,సామూహికంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ లో భాగంగా రౌడీ షీటర్ లందరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని, ఎలాంటి సంఘవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనకూడదని, సమాజంలో శాంతి సామరస్యాలకు విఘాతం కల్పించ కూడదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనకూడదని అందరూ మంచి నడవడికను కలిగి ఉండి సత్ప్రవర్తన కలిగి ఉండాలని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించమని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.

## రెండు మోటార్ సైకిళ్లు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు




**మండవల్లి,మేజర్న్యూస్:** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో చావులపాడు గ్రామం భైరవ పట్నం గేట్కి మధ్యలో ఎదురెదురుగా వస్తున్న 2 మోటార్ సైకిల్ లు ఒక దానిని ఒకటి ఢీ కొనగా, ఒక బండి మీద ఒక అతను వేరొక మోటార్ సైకిల్ మీద ఇద్దరు వస్తుండగా ప్రమాదం జరిగి తీవ్ర గాయాలు అయ్యాయి.బండి తోలే వ్యక్తికి,ఇద్దరికీ తలకు రక్త గాయలు అయ్యాయని సమాచారం అందుకున్న రోడ్ సేఫ్టీ పోలీస్ సిబ్బంది, సంఘటనా స్థలానికి చేరుకుని వారిని వెంటనే ప్రైవేటు వాహనంలో, కైకలూరు గవర్నమెంట్ హాస్పిటల్కి తరలించారు.

# బాస్కెట్బాల్ మెన్ విజేత స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల





## – ఉమెన్ విభాగంలో ఆదిత్య ఇంజనీరింగ్ విజేతలు

**భీమవరం,మేజర్న్యూస్:** భీమవరం ఎస్ఆర్కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులపాటు జరిగిన జెఎన్టియుకే సెంట్రల్ జోన్ మెన్ అండ్ ఉమెన్ బాస్కెట్బాల్ పోటీలు ఆదివారం ముగిశాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు చెప్పారు. విజేతల వివరాలను కళాశాల ఫిజికల్ డైరెక్టర్ క్రీడలు కమిటీ కన్వీనర్ డాక్టర్ పి.సత్యనారాయణరాజు మీడియాకు వివరించారు. బాస్కెట్బాల్ పురుషుల విభాగంలో నరసాపురం స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల ప్రథమ స్థానం, గుంటూరు జిల్లా నంబూరు వివిఐటి కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలోనూవిజయంసాధించారు.తృతీయస్థానం భీమవరం ఎస్ఆర్కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు,గుంటూరు కేహెచ్ఐటి కళాశాలకు సంయుక్తంగా దక్కింది. ఉమెన్ బాస్కెట్బాల్ విభాగంలో ప్రథమ స్థానం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సాధించగా, ద్వితీయ స్థానం భీమవరం ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల, తృతీయ స్థానం గుంటూరు సెంట్ మేరీస్ ఇంజనీరింగ్ కళాశాల, ఒంగోల్ క్యూఐసి కళాశాలకు సంయుక్తంగా దక్కింది. నెట్ బాల్ మెన్ విభాగంలో ప్రథమ స్థానం భీమవరం ఎస్ఆర్కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు, ద్వితీయ స్థానం విజయవాడ పివిపి సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలకు, మూడవ స్థానం సి ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు, తాడేపల్లిగూడెం వాసవి ఇంజనీరింగ్ కళాశాలకు సంయుక్తంగా దక్కింది. మహిళల విభాగంలో భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రథమ స్థానంలో నిలవగా విఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల విజయవాడ రెండో స్థానంలోని, పివిపి సిద్ధార్థ ,ఆదిత్య కలిసి మూడో స్థానంలో నిలిచారు. విజేతలకు ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వి రంగరాజు ప్రిన్సిపల్ డాక్టర్ కెవి మురళీకృష్ణంరాజు, జేఎన్టీయూకే ఇంటర్ కాలేజీ ఎట్ టోర్నమెంట్ సెక్రటరీ డాక్టర్ జిపి రాజు చేతుల మీదగా బహుమతులు అందించారు. రెండు రోజులుపాటు జరిగిన ఈ పోటీల్లో వివిధ కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ ,ఎస్ ఆర్ కే ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ హరిమోహన్ జి సారిక అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర నర్సింగ్ అసోసియేషన్ ఎన్నికలలో బేబీ ఉమా విజయం



విజయవాడ/ఏలూరు,మేజర్ న్యూస్ : విజయవాడలో జరిగిన ఏపీ స్టేట్ నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఎన్నికలలో పోలవరం ఏరియా ఆసుపత్రికి చెందిన హెడ్ నర్స్ నల్లమిల్లి బేబీ ఉమా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్గా సమీప ప్రత్యర్ది ఏలూరు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ స్టాఫ్ నర్స్ దాసి మాధవి పై 65 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన చెందిన స్టాఫ్ నర్స్ పి.జాన్సన్ రాణి సమీప ప్రత్యర్థి ఏలూరుకి చెందిన దంపన బోయిన అనూష పై 63 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన హెడ్ నర్స్ ఎం.దయ వతమ్మ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవోలు సమర్థించిన ప్యానెల్ విజయం సాధించటం పట్ల ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి ఎన్నికైన నల్లమెల్లి బేబీ ఉమా ని,ఏకగ్రీవంగా ఎన్నికైన యం.దయావతమ్మని ఉమ్మడి జిల్లా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు రామారావు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు.

# 9 మంది కోడిపందాల రాయుళ్ల అరెస్టు



**పెదపాడు,మేజర్ న్యూస్:** పెదపాడు ఎస్సై కట్టా శారద సతీష్కి రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో కొణికి గ్రామంలో కోడి పందాలు నిర్వహిస్తున్న వారి పై దాడులు నిర్వహించారు.9 మందిని అదుపులోనే తీసుకుని వారి వద్ద నుండి 12 వేలు,2 కోడి పుంజులను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలియ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పెదపాడు మండలంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని డయల్ 112 కు గాని పెదపాడు ఎస్ఐ ఫోన్ నెంబర్ 9440796637 కు సమాచారాన్ని అందించిన వెంటనే అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# మినీ రైతు బజార్ను ప్రారంభించిన మాజీ మంత్రి కొత్తపల్లి



**నరసాపురం రూరల్,మేజర్న్యూస్ :** మండలంలోని తూర్పు తాళ్లులో మినీ రైతు బజార్ ను మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడుప్రారంభించారు.ఆదివారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతు బజార్లు ఏర్పాటు శుభ పరిణామం అని మార్కెట్ కంటే తక్కువగా ధరలు ఉండేలాగా, పేదలు, మధ్య తరగతి ప్రజలు ఇక్కడ కొనుగోలు చేసే లాగా రేట్లు ఉండాలనిసూచించారు.

# కోడిపందాల స్థావరంపై పోలీసులు దాడి



**చింతలపూడి,మేజర్న్యూస్:**నాగిరెడ్డిగూడెంలో కోడిపందాలు స్థావరంపై దాడి చేసిన ఎస్ఐ కుటుంబరావు,ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని 2 కోడిపుంజులు,రూ.8100 నగదు స్వాధీనం చేసుకునట్లు ఎస్ఐ తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ ఐక్య సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : జంగారెడ్డిగూడెం పట్టణంలో కుల సంఘాల ఐక్య కార్యాచరణ కార్యాలయంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో కుల వివక్షత పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎస్సీ ఎస్టీ పోరాట సంఘం చైర్మన్ అలుగు ఆనంద్ శేఖర్ మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలో బుట్టాయి గూడెం మండలానికి చెందిన రెడ్డి గూడెం గ్రామానికి చెందిన గిరిజన యువకుడు గోపాల వెంకటరెడ్డి ఫిబ్రవరి 6వ తేదీన కార్ తో గుద్ది హత్య చేసిన మరపట్ల చింతారావు అనే దళిత కార్ డ్రైవర్ పై ఈ గిరిజన యువకుని మృతి నెట్ వేయడం జరిగిందని అన్నారు. మాజీ ఏఎంసీ చైర్మన్ మోగుపర్తి సోంబాబు గిరిజను లకు చెందిన భూములను బ్యాంకుల్లో తనక పెట్టి రెండు కోట్ల రూపాయల వరకు రుణాల పొందారని ఆయన అన్నారు ఎస్సీ ఎస్టీ మాల మహానాడు రాష్ట్ర నాయకులు తొర్లపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ఏఎంసీ చైర్మన్ మొగపర్తి సోంబాబుని అరెస్టు చేయాలి అదే విధంగా పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గోన్వాన దండకారణ్యం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మడకం వెంకటేశ్వరరావు, ఎస్సీ ఎస్టీ జేఏసీ కన్వీనర్ మొడియం శ్రీనివాసరావు, బీఎస్పీ బహుజన సమాజ్ వాజ్ పార్టీ నాయకులు రాజ్ కుమార్,రామచంద్ర రావు ఎస్సీ ఎస్టీ చైర్మన్ ద్వారకాతి రుమల,గోండ్వానా దండకారణ పార్టీ కార్యవర్గ సభ్యులు కుంజ ప్రసాద్ ,ఎస్టి సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లార్డ్ ఆఫ్ లైఫ్ చిల్డ్రన్ హెూమ్కు రిఫ్రిజిరేటర్

## – అందించిన గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ చెన్నా త్రికళ




**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ చెన్నా త్రికళ గతంలో లార్డ్స్ ఆఫ్ లైఫ్ కి సందర్శనకు వెళ్ళగా వారు రిఫ్రిజిరేటర్ కావాలని చెప్పడంతో ఆదివారం రూ.22వేలు విలువైన రిఫ్రిజిరేటర్ను చిల్డ్రన్ హెూమ్కు అందించారు. ఈ సందర్భం త్రికళ మాట్లాడుతూ చిల్డ్రన్ హెూమ్ వారికి ఎవరైనా ఆహార పదార్థాలు ఇచ్చినప్పుడు మిగిలినన పదార్థాలు భద్రపరుచుకొనుటకు ఇబ్బందిగా ఉందని,అందుకు దాతలు సహకరించి వారికి సహాయం చేయవలసిందిగా కోరారు. దాతలు అరుణ్,అవినాష్, నా సహాయ సహకారాలతో ఈ రిఫ్రిజిరేటర్ను అందించ గలుగుతున్నామని తెలియజేశారు. ట్రస్టి చెన్నా జనార్దన్ రావు మాట్లాడుతూ సమాజంలో ఒంటరి మహిళలకు పేద విద్యార్థులకు అలాగే వైద్య సహాయం వృద్ధాశ్రమాలకు అనాథాశ్రమాలకు లప్పర్సి కాలనీలకు నెలవారి బియ్యం అలాగే ఆర్థిక సహాయ సహకారాలు ఎన్నో అందిస్తున్నామని తెలిపారు. మా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న దాతలు అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ దుర్గాప్రసాద్ శివాజీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. కాగా ఇటువంటి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు సపోర్ట్ ఆర్గనైజేషన్ త్రికళ కు పలువురు అభినందనలు తెలిపారు